www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | శనివారం 19, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 276 | పేజీలు: 08 | వెల: 5/

## రాసిపెట్టుకో.. మరో పదేళ్లు
# మాదే అధికారం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్ట్ను చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన




**కొల్హాపూర్,జులై 18(వార్త వేదిక సూర్య):** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి

మిగతా 2లో..



## హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగం లోకి తీసుకురావాలని,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు ముందుగా అధికారులు అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు .పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని , అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొరక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో

మిగతా 2లో..

## మూమునూరు ఎయిర్‌పోర్టుకు
# సహకరించని కేసీఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడు పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి



**హైదరాబాద్,జులై 18(వార్త వేదిక సూర్య):** వరంగల్ విమానాశ్రయానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయి. జోధ్‌పూర్, కచ్, అహ్మదాబాద్‌కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్‌ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం.

మిగతా 2లో..



## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

- పాల్గొని పూజలుచేసిన కమిషనర్ తదితరులు

**హైదరాబాద్,జులై18(వార్త వేదిక సూర్య):** మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో

మిగతా 2లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

**రాయ్‌పూర్,జులై18(వార్త వేదిక సూర్య):** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన



చోటు చేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే ఇం-టె-లిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరు వర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి.

మిగతా 2లో..



## బీసీని సిఎంను చేసే
# దమ్ముందా..?

- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు సవాల్

**మెదక్,జులై 18 (వార్త వేదిక సూర్య):** బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ

మిగతా 2లో..




## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జులై 18(వార్త వేదిక సూర్య):** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు- చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలి

(మొదటి పేజీ తరువాయి)

దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి సారించాలని, ప్రపంచ



వ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు.

విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు,సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ , ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# మూమునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించని కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్‌లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్‌కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్‌తో పాటు– వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్‌కు అనేక లేఖలు రాసినట్లు– తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్‌లో ఆధునికమైన కోచ్‌లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్‌కు –ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్‌ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్‌లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జిమెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ..అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు–కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ–ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాల న్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాసిపెట్టుకో.. మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్



స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు– సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు–ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు.



కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# హైడ్రా చర్యలతో అనేక చెరువులకు రక్షణ

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు– స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు– వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి




పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు–ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు–.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు– భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఎకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలు ఉన్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు– పోలీసు అధికారులు వెల్లడించారు. అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న నిఘా సమాచారం మేరకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్ర పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులు జరపగా.. భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, ఇందులో ఆరుగురు మావోయిస్టులు మరణించారని అధికారులు వెల్లడించారు. మృతులను గుర్తించాల్సి ఉందని, ఆపరేషన్ ముగిసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

# బీసీని సిఎంను చేసే దమ్ముందా..?

(మొదటి పేజీ తరువాయి)

సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ–లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

# కర్నాటక సిఎం సిద్దరామయ్య కీలక నిర్ణయం

### అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్

**బెంగళూరు,జులై18(వార్త వేదిక సూర్య):** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజక వర్గంలో తము కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని



కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ–వల ఎమ్మెల్యేలు మొరపెట్టు–కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు–పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ– సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు– తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ– సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

### విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,జులై 18(వార్త వేదిక సూర్య):** భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్–డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు–ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ–శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

# దేవాదులపై రాజకీయ రగడ

### నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని

### మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

**జనగామ,జులై18(వార్త వేదిక సూర్య):** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## ఎల్ బి నగర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా పల్లె అజయ్ కుమార్

ఎల్ బి నగర్, జూలై 18(వార్త వేదిక సూర్య)
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులుగా పల్లె అజయ్ కుమార్ ను కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రటరీ బండి సురేందర్, సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ స్వామి ముదిరాజ్, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ 11 డివిజన్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ యూసుఫ్ భాయ్, యాదగిరి, యాదయ్య చారి, యాడ వెంకటేష్ గుప్తా, లింగస్వామి, వినీత్, యాదగిరి, ఫహీం, ఇ నగేష్, ఆవుల మల్లేష్, అయూబ్ భాయ్, బి.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేట్ దేవాలయానికి కుర్చీలు, టేబుల్స్ విరాళంగా అందజేత

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 18(వార్త వేదిక సూర్య): శ్రీ శ్రీ శ్రీ బంగారు పోచమ్మ దేవాలయం, ప్రేమావతిపేట్ గ్రామంలో, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ కోశాధికారి మంగలారం శ్రీనివాస్ అమ్మవారి ఆలయానికి 10 కుర్చీలు మరియు 2 టేబుల్స్‌ను బహూకరించారు. ఆలయ అభివృద్ధి కోసం అందించిన ఈ



సహాయం వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వ్యవస్థాపకులు పోయిల జీవన్ దాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం తో పాటు ఆలయ కార్యవర్గ సభ్యులు లేవిరాజ్, ఎడ్లకాడి చంద్రశేఖర్, గోల్కొండ ఉపేందర్, బి.ఆర్. సుమన్, కవ్వగూడెం గౌతమ్, జనార్దన్, గోల్కొండ నాని, గడ్డం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీలో విషాదం

### - ఆర్థిక ఒత్తిడితో 41 ఏళ్ల ఆనంద్ రెడ్డి ఉరివేసుకుని మృతి

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 18(వార్త వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ఆనంద్ రెడ్డి ( 41) అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. వివరాలలోకి వెళితే, గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న ఆనంద్ రెడ్డి తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు



వెంటనే మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం వారు పోలీసులను సమాచారమిచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతునికి కుటుంబంలో భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. పోలీసులు మృతుని ఆత్మహత్యకు గల కారణాలను మరింత విచారిస్తున్నారు.

## అమ్మవారిని వేడుకుంటే కోర్కెలు నెరవేరుతాయి

### కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జూలై 18(వార్త వేదిక సూర్య): అమ్మవారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్‌లో ఆమె బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



ఆమె మాట్లాడుతూ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ నాగరాజు మేనేజర్ శ్యాం,యూనియన్ లీడర్ వాటర్ వర్క్స్ రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య): ఇంటి పరిసరాలను నీటి, నిలువ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పి.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. శుక్రవారం నాడు ఫ్రై"డే డ్రై" డే సందర్భంగా స్థానిక వడ్డెర కాలనీలో ప్రజలకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా..

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 18(వార్త వేదిక సూర్య):
ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తిరిగి తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా ఈరోజు వార్డు 8 లోని అయోధ్య నగర్ బస్తీలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ పర్యటించారు. బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత రహదారులు, ఎలక్ట్రిసిటీ, సొంత ఇళ్ళు లేకపోవడం తదితర సమస్యలను తీసుకువచ్చారు. వారి సమస్యలను కూలంకుషంగా విన్న ఎమ్మెల్యే బస్తీలోని ప్రతి ఇంటికి స్వయంగా వెళ్లి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించారు . బస్తీలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని దానిలో బస్తీ వాసులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇప్పించగలరని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బస్తీ వాసులను వెంటబెట్టుకుని ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగింది. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిద్రావస్థలో ఉండి ఈ బస్తీని పట్టించుకోలేదని, ఇక్కడ ప్రభుత్వ



భూమి ఉన్నా కూడా పేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వలేకపోయిందని, .ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి ఇక్కడ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను ఈ బస్తీ వాసులకు నిర్మించి ఇచ్చే విధంగా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ బస్తీ పర్యటనలో కంటోన్మెంట్ బోర్డు



మాజీ వైస్ ప్రెసిడెంట్ జయ ప్రకాష్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఎం రామన్, ప్రేమ్ కుమార్, రాజు,నరేష్ , సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అక్రం,బస్తీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు మత్స్యకారుల ధర్నాను విజయవంతం చేయండి

చెన్నూర్, జూలై 18(వార్త వేదిక సూర్య):
తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకారులకు సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికై జూలై 25న మంచిర్యాల కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కరపత్రం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చార్వక ట్రస్ట్ హాల్‌లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బోడెంకి చందు మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..

స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన మత్స్యకారులు ఇంకా విద్య, వైద్యం రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే బడ్జెట్ లోని నిధులు మత్స్యకారులకు అందడం లేదని, బడా కార్పొరేట్ పెట్టుబడుదారు లకు అందించి మత్స్యకారుల పొట్టగొడుతున్నారని, నేటికీ జిల్లాలో చెరువులు,



కుంటలు కబ్జాల గురి అవుతున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో 5 ఎకరాల స్థలంలో 20 కోట్ల రూపాయలతో ఆధునాతనమైన సౌకర్యాలతో హోల్ సేల్ చేపల మార్కెట్ నిర్మించాలని, NFDB, NCDC, రుణాలు మంజూరు చేయాలని, ప్రతి సొసైటీ జలవనులకు సరిపడంత చేప, రొయ్య పిల్లలకు మత్స్య సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని, ప్రతి మత్స్య సొసైటీకి పది లక్షల రూపాయలివ్వాలి, జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, పలు మత్స్యకారుల సమస్యల మీద ఈ నెల 25న కలెక్టరేట్ ధర్నాకు మత్స్యకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జునగరి నారాయణ, మంచర్ల రాజేందర్, నాగుల మహేష్, బోడెంకి కుమార్, మత్స్యకారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్ లైన్ పనుల్లో వేగం పెంచండి

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్, జూలై 18(వార్త వేదిక సూర్య): సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఏటా వర్షాకాలంలో వనస్థలిపురం మరియు హస్తినపురం డివిజన్ల నందు పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని తెలిపారు. ప్రస్తుత ట్రంక్ లైన్ నిర్మాణం వల్ల ఎన్నో ఏండ్ల సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు. గతంలో ఈ ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని, నిధులు సరిపోకపోవడంతో మళ్ళీ అదనపు నిధుల కోసం జీ.హెచ్.ఏం.సీ. కమిషనర్ మరియు పలువురు అధికారులచే పలుసార్లు చర్చలు జరిపి మళ్ళీ మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే మీద ఉన్న క్రిస్టియన్ కాలనీ, రాజీరెడ్డి కాలనీ, హస్తినపురం ఈస్ట్, న్యూ వెంకటరమణ కాలనీ, శ్రీ వెంకటరమణ కాలనీ, అనురాధ కాలనీ, ఓంకార్ నగర్



మరియు పలు చుట్టుపక్కల కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని అన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



ఆందోజు సత్యం చారి, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ పాల్గొన్నారు.

# అత్తాపూర్ జెడ్.పి.హెచ్.ఎస్.లో వెరిజాన్ డేటా సర్వీసెస్ సహకారంతో స్టెమ్ ల్యాబ్ ప్రారంభం

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 18(వార్త వేదిక సూర్య): అత్తాపూర్ జెడ్.పి.హెచ్.ఎస్.లో వెరిజాన్ డేటా సర్వీసెస్ సహకారంతో స్టెమ్ ల్యాబ్ అవగాహన కార్యక్రమం అత్తాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (జెడ్.పి.హెచ్.ఎస్.) శుక్రవారం వెరిజాన్ డేటా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (హైటెక్ సిటీ, మైండ్ స్పేస్) సహకారంతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) ల్యాబ్ లో ఆరవ తరగతి విద్యార్థుల కోసం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అధ్యక్షత వహించారు.వెరిజాన్ డేటా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారాన్ని ఆమె స్వాగతిస్తూ, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే పరికరాలను అందించాలని కోరారు. అనంతరం ఆరవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు వారికి సరిపడా స్టేషనరీని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెరిజాన్ సర్వీసెస్ ప్రతినిధులు పంకజ్ సింగ్, వెంకటరఘురామ్, సంతోష్ విశ్వనాథ్, సందీప్, డానిష్ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సాయిప్రసాద్ రావు, రోజా రాణి, శ్రీనివాస సాగర్, సురేష్, హాసిని పాల్గొన్నారు.




## మోహన్ రెడ్డి నగర్‌లో బోనాల పండుగ

# అభివృద్ధి పనులపై పరిశీలన

### - రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలర్‌దేవ్‌పల్లి, జూలై 18(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మోహన్ రెడ్డి నగర్ లో, స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి స్థల పరిశీలన చేపట్టారు.

మోహన్ రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు పనుల కోసం కొత్త ఎస్టిమేషన్‌లు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని, అమ్మవారి ఆలయం పరిసర ప్రాంతాల్లో ప్యాచ్ వర్క్, మరమ్మతులు, విద్యుత్ దీపాల ఏర్పాట్లను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జి హెచ్ ఎం సి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి సూపర్‌వైజర్ లోక్‌నాథ్, రాంకీ సిబ్బంది: నరసింహ, సంతుగౌడ్, కురుమూర్తి, రోహిత్, అశోక్, రాహుల్, నాని, బబ్లూ, ఏన్ను శంకర్



రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రాజు, నటరాజ్, లక్ష్మణ్, విష్ణు తదితరులుతో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు


## వర్షంతో ఇబ్బందులు పడుతున్న బస్తీ వాసులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

సికింద్రాబాద్, జూలై 18(వార్త వేదిక సూర్య): శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షానికి బస్తీలు కాలనీల లోకి వర్షపు నీరు చేరి ఇళ్ళలోకి కూడా రావడంతో ఆయా బస్తీ, కాలనీల వాసులు తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యారు. ఇళ్ళలోకి నీళ్ళు వచ్చిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే శ్రీగణేష్ కారా?నా లోని నారాయణ స్వామి టెంపుల్ ఏరియాలో పర్యటించి అక్కడి ప్రజలను



పరామర్శించారు .ఇళ్ళలోకి నీరు చేరడంతో ఇళ్ళలోని వస్తువులు నీట మునిగాయి. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి తక్షణమే అక్కడికి పిలిపించుకుని ఇళ్ళలోకి వచ్చిన నీటిని బయటకు పంపించాలని, వారికి అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని,ఏ అవసరం వచ్చినా నాకు సమాచారం ఇస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటానని, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు సూచించారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ కు బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీటీసీ బరిలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏపూరి సతీష్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18 (వార్త వేదిక సూర్య):** ఎంపీటీసీ మండల ప్రాదేశిక సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ బరిలో ఉంటున్నట్లు తెలిపారు

గతంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగిన అనుభవం తో పాటు రాచకొండ ప్రాంతంలో సాగునీటి సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్య లు పరిష్కారం జరిగేంతవరకు అధికారంలో ఉన్న లేకున్నా. కమిటీ పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందన్నారు

కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామ గ్రామాన పార్టీ ప్రతిష్టను పెంచుతూ అన్ని గ్రామాలలో నూతన ఉత్తేజాన్ని నింపుతూ యువకులను మహిళలను విద్యార్థులను చైతన్యపరిచి 31 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖలు ఏర్పాటు చేసిన చరిత్ర కలిగి ఉన్నదని తెలిపారు. పార్టీ ఆశయాల కనుగుణంగా పనిచేస్తూ ముందుకు సాగుతూ సమస్యలపై వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం కొనసాగిస్తున్నాను

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల కష్టాలను తెలుసుకొని విద్యావంతునిగా మాజీ విలేకరుగా ప్రజలలో చాలా గుర్తింపు ఉందని అన్నారు నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో నారాయణపురం గ్రామాన్ని అభివృద్ధి పరుచుట కోసం తన శక్తి కొలది ప్రయత్నం చేస్తానని తెలిపారు

విద్యార్థి ఉద్యమ దశలోని ప్రజా సమస్యల పైన అవగాహన కలిగి ఉన్న రోజులలో ఎన్ ఎస్ యు ఐ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. రాచకొండలో పోడు భూముల కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగాఉండివారి హక్కులను కాలరాస్తున్న గత ప్రభుత్వం పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతుల పక్షాన నిలబడి పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ఉంది స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తారని ప్రజల తరఫున నిలబడి వారి యొక్క సమస్యలు పరిష్కరించే అంతవరకు పోరాటాలు కొనసాగిస్తానని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీల పథకాలను ప్రజలకు అవగాహన పరుస్తూ ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు కళ్యాణ లక్ష్మి వంట గ్యాస్ అందే విధంగా అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడే యువకులను సంస్థాన్ నారాయణపురం ప్రజలు పట్టం కడతారని తెలిపారు నా యొక్క గెలుపు కోసానికి ప్రతి ఒక్కరు సహకరించి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు

# జలమయమైన రోడ్లు శుభ్రపరుస్తున్న వడ్డేపల్లి పవన్



**సంస్థాన్ నారాయణపురం, జూలై 18 (వార్త వేదిక సూర్య):** ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ల పైన భారీగా వర్షం నీళ్లు చేరడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి గుండ్ల మిట్ట శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వరకు వర్షపు నీళ్ళు జలమయం కావడంతో రాకపోకలకు ఇబ్బంది జరుగుతుంది అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు మండల కేంద్రంలోని వాళ్లు వార్డులలో రోడ్లపై నీళ్లు నిలవడం ద్వారా దోమలతో మురికి నీటి ద్వారా అనేక వ్యాధులు వస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు గ్రామపంచాయతీ పనితీరు పలువురు వినతి పత్రాల ద్వారా సమర్పించిన ఎలాంటి న్యాయం జరుగుతలేదని గుండ్లమెట్ట కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్వచ్ఛందంగా గుండ్లమెట్ట యువకులు నిలువ ఉన్న నీళ్లను మోరీలలో మళ్లించడం ద్వారా కొన్ని రోడ్లు శుభ్రమయ్యాయి కానీ రాత్రి వేళల్లో నడవాలంటే ఎక్కడ గుంటలు ఉంటాయో తెలియని పరిస్థితి వృద్ధులు వికలాంగులు అనునిత్యం నడిచే మెయిన్ రహదారి వెంట గుంతలు పడడంతో ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తక్షణమే సిసి రోడ్లపై నిలిచినటువంటి నీరును మళ్లించి రోడ్లను శుభ్రం చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రచ్చ యాదగిరి





**రామన్నపేట, జూలై 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ వాసి, రామన్నపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరిని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా, బూరుగు వెంకటేశం ను రాష్ట్ర కమిటీ సలహా మండలి సభ్యులుగా నియమిస్తూ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శుక్రవారం రోజున ఉత్తర్వులు జారీచేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు రచ్చ యాదగిరి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పెరిగిన ముడి సరుకు ధరలు, ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్లో అమ్ముడుపోకపోవడం, చేనేత సహకార సంఘాలు నిర్వీర్యం కావడం వంటి సమస్యలతో నేతన్న వెతలు మారడం లేదని, చేనేత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నివేదికను రాష్ట్ర కమిటీకి అందజేస్తామన్నారు. రాష్ట్రంలో ఏ వృత్తిదారులకు లేనివిధంగా చేనేత వృత్తిదారులకే జియోటాగ్ విధానం అమలు చేయడం సరికాదని, చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరికి జియోట్యాగ్ నెంబర్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వృత్తి పరిరక్షణతో పాటు పద్మశాలీయుల శ్రేయస్సు కోసం ఐక్యవేదిక ఆధ్వర్యంలో కృషి చేస్తామని అన్నారు. ఇట్టి నియామకాన్ని అందజేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్, ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, కోశాధికారి జెల్ల రఘు లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ, మండల పద్మశాలి సంఘం నాయకులు, వృత్తిదారులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జన్మదిన వేడుకలను స్థానిక అంభేత్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ జగదీష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోంమల్లు, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, దాసరి తిరుమలేష్ ,సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మ రెడ్డి,జిల్లా యువజన విభాగం నాయకులు కూరెళ్ళ పరమేష్ ,మొరిగాల శ్రీనివాస్ ,చౌల్లేటి నరేష్, కూరెళ్ళ ఇంద్ర శేఖర్,వార్డు అధ్యక్షులు అన్నందాసు విద్యాసాగర్, మొరిగాల వెంకన్న, కనుకు రాజు,దాసరి నవీన్,ఎలగందుల అమరేందర్, తాటిలక్ష్మణ్, కోక బి.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం, నకిరేకంటి శ్రీను, కొమ్ము సైదులు, కూరెళ్ళ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ పొన్నెబోయిన మత్స్యగిరి,బందెల శ్రీను,దండ్ల కళ్యాణ్,జంగ నరేష్, ఎం.డి. జలాల్, కల్వల శోభన్ బాబు, మొరిగాల రాజయ్య, దండ్ల కిష్టయ్య, దాసరి ఏలేందర్ ,గడ్డం స్వామి, మన్నె నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం శర్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు




**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** లి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన సీపీఎం మండల సీనియర్ నాయకులు ప్రకాశం శర్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు ప్రకాశం శర్మ 9వ, వర్ధంతి సభ మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో సీపీఎం శాఖ కార్యదర్శి మాంద్ర చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతా రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రకాశం శర్మ ఈ ప్రాంత సమస్యలపై పోరాటాలు మిర్వహించిన ఆదర్శ ప్రాయుడని ఆయన సేవలను కొనియాడారు అనంతరం విలేఖర్ల తో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం, మతోన్మాదం, పేరుతో లౌకిక వాదాన్ని దెబ్బతీస్తుందని, ప్రభుత్వ విదానాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ,అణచివేయాలని చూస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని మరచి, మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని, కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలపై పన్నులు వేస్తూ, కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు.. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడంలో, స్వామినాధన్ కమిటీ సిఫారసులు అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వ పూర్తిగా విఫలమైందని సీతారాములు ఆరోపించారు.. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మికులు, కర్షకులు ప్రజలు పోరాటలకు సిద్ధం కావాలని కోరారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ మాట్లాడుతూ....కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యాయని విమర్శించారు.. ప్రజా సమస్యలు పరిష్కారించక పోతే ప్రజల తిరుగు బాటు తప్పదని జహంగీర్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలోసీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు రిటైడ్ ప్రిన్సిపాల్ నరహరి శర్మ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,, జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ,, అడ్డగూడూరు, మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్ మండల నాయువు ముత్యాలు ,, దడిపల్లి ప్రభాకర్, పైళ్ళ యాదిరెడ్డి, చింతల కృష్ణరెడ్డి, పైళ్ల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):** పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై నిరంతర కృషి చేస్తామని పద్మశాలి సంఘం పట్టణ నూతన అధ్యక్ష, కార్యదర్శులు పోచం బిక్షపతి జిల్లా రవీందర్ లు అన్నారు.

శుక్రవారం నాడు పద్మశాలి సంఘం పట్టణ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నూతన అధ్యక్షులుగా పోచం బిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షులు వేముల నారాయణ, ఉపాధ్యక్షులు వంగరి యాదగిరి, చిలక రాములు, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రవీందర్, సహాయ కార్యదర్శిగా పోచం విమల, శ్రీను ప్రచార కార్యదర్శులుగా మహేశ్వరం శ్రీను, పగడాల లక్ష్మీనర్సు ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు మాసురం కృష్ణయ్య, గుండు ప్రసాద్, నల్ల యాదగిరి , తాటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, జూలై 18 (వార్తవేదికసూర్య):** రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని హైద రాబాదులో బిఆర్ఎస్ నాయకులు ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మార్కెట్ మాజీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి , పగిళ్ల సుధాకర్ రెడ్డి , నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్ , నోముల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు ముమ్మరంగా తనిఖీ

**భూదాన్ పోచంపల్లి,జూలై 18 (వార్త వేదిక సూర్య):** వాహనాలలో నిషేధిత వస్తువులు తరలించ రాదని చౌటుప్పల్ సిఐ రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని దేశ్ ముఖి గ్రామ శివారులోని కవాడి పల్లి గ్రామానికి వెళ్లే దారిలో వాహనాల తనిఖీ నిర్వహించారు . ఈ తనిఖీలలో, ఆటో,కారు, లారీలు ద్విచక్ర వాహనాలను ఆపి




వాహనాల పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలలో ఎలాంటి నిషేధిత వస్తువులు మద్యం గంజాయి వంటి మత్తుపదార్థాలు తీసుకెళ్లరాదని అన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ అడ్మిషన్లు ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య):** చదువు మధ్యలో మానేసిన వారి కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ( టి ఓ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్ టి కె. రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో




తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన వారికి, చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది వరమని, వెంటనే అడ్మిషన్ తీసుకొని కోర్స్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డ్ షీట్, టిసి, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ,ఫోటోతో, అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. వివరాలకు పోచంపల్లి ఉన్నత పాఠశాలలో, ఫోన్ నెంబర్ 8341960246 సంప్రదించాలని సూచించారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 18/07/2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 11,05,081/-**

**శ్రీ స్వామి వారికి 440 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 22,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 49,650/- |
| కైంకర్యములు | - | 2600/- |
| సుప్రభాతం | - | 3,100/- |
| బ్రేక్ దర్శనం | - | 93,600/- |
| వ్రతాలు | - | 14,400/- |
| వాహన పూజలు | - | 5,400/- |
| VIP దర్శనం | - | 75,000/- |
| ప్రచారశాఖ | - | 4,500/- |
| పాతగుట్ట | - | 6,320/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,50,000/- |
| యాదఋషి నిలయం | - | 34,776/- |
| సువర్ణ పుష్పార్చన | - | 36,200/- |
| శివాలయం | - | 6,550/- |
| శాశ్వత పూజలు | - | 20,000/- |
| పుష్కరిణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 5,64,100/- |
| లాకర్స్ | - | 200/- |
| అన్నదానం | - | 13,925/- |
| ప్రసాద వితరణ | - | ---- |
| లీజస్ | - | ---- |
| ఇతరములు | - | ---- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గట్టుప్పల, జూలై 18 (వార్త వేదిక సూర్య):** గట్టుప్పల మండల కేంద్రంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గొరిగే సత్తయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సంవత్సరాలు మంత్రిగా ఉండి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి అత్యంత సన్నిహితంగా ఉంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అధిక నిధులు తీసుకువచ్చి ఇప్పటివరకు ఎవ్వరూ చేయని విధంగా కన్ని విని ఎరగని రీతిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పున్న కిషోర్, చిలుకూరి ఆంజనేయులు, కర్నాటి అబ్బయ్య, పోరెడ్డి ముత్తరెడ్డి, నారని జగన్ చెరుపల్లి నగేష్, నేలాంటి వెంకటేశం గంజి కృష్ణయ్య, ఐశ్వరప్ప, ఆనంద్, మల్లేశ్ రమేష్,వెంకటేశం, యాదయ్య వెంకటేష్ గౌడ్, అంజయ్య, రాంబాబు, శేఖర్,సందీప్, హనుమంతు అరిఫ్, శివ ,నరేష్, స్వామి, జనార్ధన్ , బాలకృష్ణ, రాజు స్వామి ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్,హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూలై 18 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకంట్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఎచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి లు ఆయనకు



పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, శాలువ కప్పి, పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యాధికారికి ఘన సన్మానం


**భూదాన్ పోచంపల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని జలాల్పూర్ గ్రామంలో ఉత్తమ మండల వైద్యాధికారిగా ఎంపికైన డాక్టర్ శ్రీవాణి, ఆరోగ్య కార్యకర్త సుమతి, ఆశా కార్యకర్త పద్మలకు, శుక్రవారం



శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరంటి ప్రదీప్ రెడ్డి, బైరు వెంకటేష్ గౌడ్, వైద్య అధికారులు ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మునుగోడు, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
మాజీ మంత్రి వర్యులు, బిఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు మందుల సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్ ,మండల సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్, పోలగోని సైదులు,ఈద శరద్ బాబు,గజ్జల బాలరాజ్,మేకల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి సాంబయ్య, దోటి కరుణాకర్, మారగోని అంజయ్య దాంనరసింహ, ఐతరాజు పర్వతం, వరంగంటి శంకర్, అయితగోని విజయ్, యడవెల్లి సురేష్, పందుల సురేష్, బండారు శ్రీనివాస్, పందుల రాజేష్, జీడిమడ్ల జలంధర్, గోదాల సాగర్ రెడ్డి, కట్కూరి శీను, నందిపాటి వెంకన్న, ఎల్లంకి యాదగిరి, అయితగోని శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదకరంగా మారిన మున్సిపల్ వాటర్ వాల్స్

### రోడ్డును తవ్వారు పూడ్చడం మరిచారు
### వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి
### - బి.ఆర్.ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు ముస్తాల ఆనంద్



**భువనగిరి టౌన్, జూలై 18 (వార్త వేదిక సూర్య):** భువనగిరి మున్సిపాలిటీ లోని తారక రామా నగర్ కృషి ఐటిఐ వెనుక భాగంలో త్రాగునీటి సరఫరా కోసం మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది,రోడ్డును సంవత్సరం క్రితం రోడ్డును అడ్డంగా తవ్వి వాటర్ సప్లై వాల్‌ను పూర్తి చేశారు. రోడ్డు తవ్వి పూర్చకపోవ డంతో పైపు తేలి వాహనదారులకు పాదాచారులకు,కాలనీ స్కూలుకు వెళ్లే పిల్లలకు ప్రమాదకరంగా మారింది. వార్డు ప్రజలు ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించడం లేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. రోడ్డు వ్యవసాయ మార్కెట్ వైపు వెళ్లే 40 ఫీట్ రోడ్డు పక్క భాగము నుండి అర్బన్ కాలనీ ఇతర కాలనీలకు ఇండోర్ స్టేడియంలో ఉన్న వాటర్ ట్యాంకర్ నుండి నీళ్లు పోయే పైపులైన్ సీసీ రోడ్డు పగిలి ఉన్నా కానీ మున్సిపల్ అధికారులు పట్టించుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా గత ప్రభుత్వం సీసీ రోడ్లను నిర్మించినప్పటికీ వాటి ఇరువైపులా మొరము కానీ మట్టి కానీ పోయకుండా వదిలివేశారు. సీసీ రోడ్ల కింద భాగంలో వాటర్ లైన్ సీసీ రోడ్డు పగిలి పైప్ లైన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కృషి ఐటిఐ కాలేజ్ వెనుక భాగంలో నిర్మించిన ఇండ్లకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు కౌన్సిలర్లకు స్థానిక రాజకీయ నాయకులకు వివరించిన కానీ పట్టించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. మూడు సంవత్సరాలు గడిచిన మోరీలను నిర్మించడం లేదని వారి బాధని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు, మోరీలు శిథిలావస్థకు చేరి దుర్వాసన విరజల్లుతుందని మోరి శిథిలావస్థకు చేరుకోవడం తో దుర్వాసన లేచి దోమలు ఈగలు విపరీతంగా పుట్టుకొచ్చి అక్కడి ప్రజలు వాటి వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఇది ఇలా ఉందని బోరుమని అధికారులకు చెప్పుకున్నా కానీ మున్సిపల్ అధికారులు సందర్శించినప్పటికీ తగిన చర్య తక్షణమే తీసుకోకుండా ఇట్టి సమస్యని మరుగునపెట్టి ప్రజలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడి వార్డు ప్రజలు వారి సమస్యను వ్యక్తం చేశారు.

# ఔషద మొక్కలను కాపాడుకుందాం.. వాటి విలువను తెలుసుకుందాం

### - రిటైర్డ్ డూప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూలై 18(వార్త వేదిక సూర్య):**
జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణలో భాగంగా ఔషధ వనం, కూరగాయల తోట, ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్‌ల గురించి అవగాహన కల్పించుట కోరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రిటైర్డ్ డిప్యూటీ పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాహ్మద్ రఫియుద్దీన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఔషద మొక్కలను కాపాడుకుందాం వాటి విలువను తెలుసుకుందామని, ఔషద మొక్కలు ప్రతి ఒక్కరి




ఇంట్లో ఉండాలని, ప్రతి విద్యార్థికి ఔషద మొక్కలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం తులసి, అడ్డసారం మొక్కల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వాటి ఉపయోగాల గురించి వివరించారు.

మన ఇంట్లో ఉన్న ప్రతి మొక్క మనకు ఉపయోగపడేదేనని, అందుకే మొక్కల గురించి తెలుసుకోవాలన్నారు. సిజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్, ఔషధ వనం, కూరగాయల తోటలు ఉండాలని అన్నారు. ఈకార్యక్రమం లో మెంటార్ టీచర్ విశ్వజ్ఞచారి, సీజీఆర్ జిల్లా కో- ఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్య ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా నిలబడటమే కోక బి.ఆర్.ఫౌండేషన్ లక్ష్యం



**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కోక బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి బాటిళ్లను అందించమని ఆ ఫౌండేషన్ ఛైర్మెన్ కోక బిక్షం తెలిపారు. శుక్రవారం నాడు మోత్కూరు పట్టణంలో స్థానిక అంగడి బజార్ లోని ప్రాథమిక కోన్నత పాఠశాలలో శుక్రవారం ఆ పాఠశాలలోని 162 మంది విద్యార్థులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కోక బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం స్వచ్ఛందంగా తాగునీటి బాటిళ్లలను అందజేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిక్షం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని వారికి ఏలాంటి సహాయ సహకారం కావాలంటే తాను అండగా ఉంటానని విద్యార్థులకు బిక్షం భరోసా కల్పించారు.పాఠశాల విద్యార్థులందరికీ మంచిగా చదువుకుంటే ఆగస్టు 15న పాఠశాలలోని విద్యార్థులందరికీ స్టీలు భోజనం ప్లేట్స్ ( పల్లాలు) అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల హన్మంత్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు నిరంతరం సేవ కార్యక్రమాలు చేస్తున్న బిక్షం ను అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు అరుణాదేవి, జి మల్లేశం, సౌజన్య, లలిత ,ఆండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బోరు వేయించి బీజేపీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

**సంస్థాన్ నారాయణపురం,జూలై 18 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని నాగంవారిగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ బోర్లలో నీళ్లు అడుగంటి పోవడంతో గత రెండు నెలలుగా నీళ్లు లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నాగవారిగూడెం గ్రామ ప్రజలు సుర్వి రాజు గౌడ్ గారి దృష్టికి తీసుకురాగా! గత మూడు రోజుల క్రితం తన సొంత నిధులతో బోరు వేయించి నేడు అట్టి బోరులో మోటారు బిగించడం జరిగింది. గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మేలు జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా నాగవారిగూడెం గ్రామ ప్రజలు సంతోషంతో రాజు గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ



సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో అల్లందేవి చెర్వు గ్రామపంచాయతీ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా తాను ముందుండి ఆ సమస్యను తీరుస్తానని అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వంటల గణేష్ యాదవ్ ముక్కర్ల స్వామి యాదవ్, జక్క నర్సిరెడ్డి,వంటల ముత్యాలు యాదవ్,దోనూరు యాదిరెడ్డి, దోనూరు నర్సిరెడ్డి, బొచ్చు అంజయ్య యాదవ్,ఒట్టికోటి వెంకటయ్య, బద్దుల యాదయ్య మేకల రాములు ఎలిమినేటి రాజేందర్ రెడ్డి ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి వంటల లింగస్వామి యాదవ్, జక్క భరత్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ విద్యార్థులకు, యువతకు చక్కటి అవకాశం

**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
చదువు మధ్యలో మానేసిన విద్యార్థులకు, యువతకు కోసం తెలం గాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టిఓఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం.ఈ.ఓ. గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 15 సంవత్సరాలు నిండి చదువు మధ్యలో మాని వేసిన విద్యార్థులకు ,చదువును మధ్య లో మానేసిన అనేకమంది, యువతకు ఇది చక్కటి అవకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని చదువును మానేసిన ప్రతి ఒక్కరూ అడ్మిషన్ తీసుకొని పదోతరగతిని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి



అడ్మిషన్ల కోసం వారు చదివిన రికార్డ్ షీట్, టిసి, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ,ఫోటోతో, అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. వివరాలకు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫోన్ నెంబర్ 9885254014 సంప్రదించాలని గోపాల్ రెడ్డి కోరారు.

# పేదలకు ఆకలితో తీర్చడంలో కోక బి.ఆర్.ఫౌండేషన్ ముందజ

**మోత్కూరు, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
పేద ప్రజలకు ఆకలి తీర్చడంలో కోక. బి.ఆర్. ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన ఆ ఫౌండేషన్ చైర్మన్ కోక బిక్షం అన్నారు. శుక్రవారం నాడు మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామ దేవాలయానికి వచ్చిన వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులకు భోజనం ప్యాకెట్స్ తమ ఫౌండేషన్ నుంచి 100 మందికి అంద జేసినట్లు తెలిపారు. భోజనం ప్యాకెట్స్ అందుకున్న భక్తులు ఆర్థ ఆకలితో అలమటిస్తున్న తమకు అను కోకుండా కోక బి.ఆర్ .ఫౌండేషన్ ద్వారా అందించిన పట్ల హర్షం వ్యక్తం చేశారని....తమ ఫౌండేషన్ సభ్య లను అభినందించినట్లు తెలిపారు.






ఈ కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ సభ్యులు చుక్క సోమన్న,కోక గణేష్, కోక రేణుక, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## జన్మదిన శుభాకాంక్షలు



దేవరకొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డికి ఈ రోజు తమ నివాసం హైద్రాబాద్‌లో కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి స్వాగతం పలికిన కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరకొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): "కొండమల్లేపల్లి" మండల కేంద్రంలో శుక్రవారం రోజున నాగార్జున సాగర్ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌ.లు మల్లు భట్టి విక్రమార్క గారికి కొండమల్లేపల్లి మండలం



కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక చౌరస్తాలో ఆపి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి , మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పందుల వెంకటయ్య గౌడ్ ,కొర్ర నాగరాజు , దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్ ,నీలం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## గుద్దేటి నితీష్ మరణం చాలా బాధాకరం

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని పదో వార్డుకు చెందిన గుద్దేటి సత్యం పెద్ద కుమారుడు గుద్దేటి నితీష్ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం గుద్దేటి సత్యం



కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నితీష్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్ధించారు. నితీష్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి వి ఎన్ రెడ్డి , నల్లగాసు సత్యనారాయణ, పాత్లవత్ దశ్రు,రేపాని ఇద్దయ్యా,నల్లగాసు నవీన్,పొట్ట మధు, తదితరులు ఉన్నారు

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి**

దేవరకొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు,సూర్యపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నల్లగొండ



జిల్లా మంత్రి గా జగదీశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.గత రాష్ట్ర క్యాబినెట్ లో గౌరవప్రదమైన మంత్రిగా పేరు ప్రఖ్యాతలు పొందిన పెద్దలు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చిరకాలం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉంటూ ప్రజల కొరకు ప్రజా సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల రైతు బంధు మాజీ కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాంబాబు నాయక్, నడింపల్లి యాదయ్య గౌడ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

నల్లగొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పోరాడే జననేత గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కెట్ పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పుల్లల ముత్తయ్య,మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ,పాశం సత్తిరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ,ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# జూలై 22,23,24 తేదీల్లో అన్ని కలెక్టరేట్‌ల ముందు ధర్నాలు

నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య): చేనేత భరోసా జియో ట్యాగ్ కలిగిన అందరికీ ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కోరుతూ, జూలై 22,23,24 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ ల ముందు ధర్నాలు నిర్వహించాలని, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేనేత భరోసా పథకం ద్వారా జియో టాక్ వేసిన ప్రతి మగ్గానికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుడికి, అనుబంధ వృత్తుల కార్మికులకి, చేనేత భరోసా పథకం అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా జూలై 22,23, 24 తేదీలలో అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అది వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. లక్షకు పైగా రుణాలు ఉన్న ప్రభుత్వం చేస్తానన్న లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలని అన్నారు. పవర్ లూమ్ కార్మికులకు రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత కేంద్రాలలో సబ్సిడీతో నూలు డిపోలు




ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు అందించాలని కోరారు. చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ఇండ్లు లేని పేదలకు 120 గజాల స్థలం కొనుగోలు చేసి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలని కోరారు. ఇంటి జాగాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. చేనేత కార్మికుల, సహకార సంఘాలలో ఉన్న వస్త్రాల నిలు వలను ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. 12 సంవత్సరాలుగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవ దంతో సహకార సంఘాలని నిర్వీర్యం అయిపోతున్నాయని దాని ద్వారా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ,టెస్కోకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. చేనేత పవర్లూమ్ పేద కార్మికులందరికీ అంత్యోదయ కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం చేనేత, పవర్లూమ్ కార్మికులకు 8 గంటల పని దినంలో కనీస వేతనం 26000 అమలు జరిగే విధంగా చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం చేనేత, పవర్ లూమ్ కార్మికులందరూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించి, ప్రభుత్వానికి కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలు పంపాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమా వేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గంజి నాగరాజు, దండెంపల్లి సత్తయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కందగట్ల గణేష్, నర్సింగ్ బట్ల చేనేత సహకార సంఘం అధ్యక్షులుజెల్లా నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు సైదులు, కర్నాటి శ్రీరంగం వనం గణేష్, ఏలే శ్రీనివాస్, గంజి రాజేష్, రాపోలు వెంకన్న జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు డిఈఓకి వినతి పత్రం అందజేసిన డిఎస్సీ అభ్యర్థులు

నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య): 2025 స్థానిక సంస్థల ఎలక్షన్ కోడ్ కంటే ముందే రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో పోస్టులను భర్తీ చేసే విధంగా డి ఎస్ సి నోటిఫికేషన్ వేయాలని,2024 డీఎస్సీ స్పోర్ట్స్ కోట పోస్టులు నింపాలని, పిఇటి, పి డి పోస్టులు పెంచాలని, శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని డి ఈ ఓ ఆఫీసులో అదనపు డి ఈ ఓ రామాచారి కి డి ఎస్ సి అభ్యర్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి ఎస్ సి అభ్యర్థులు మాట్లాడుతూ..డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో 2024 లో జరిగిన నియామకాల్లో సరైన అభ్యర్థులకు ఉద్యోగాలు రాలేదు దానికోసం మళ్లీ రీవెరిఫికేషన్ నవంబర్లో నిర్వహించారు. 8 నెలలు అవుతున్న రీ వెరిఫికేషన్ కి సంబంధించిన 100 ఉద్యోగాల లిస్ట్ అనేది ఇంకా విడుదల కాలేదు, పి ఇ టి, పి డి పోస్టులు అనేవి పూర్తిగా నింపట్లేదు, పి ఇ టి లు పాఠశాలల్లో క్రమశిక్షణ విలువలు నేర్పించడానికి అత్యవసరం, ప్రపంచ స్థాయిలో భారతీయ గొప్పదనాన్ని చాటడానికి క్రీడలు చాలా అవసరం, వీటిని డెవలప్ చేయాలి అంటే బేసిక్స్ స్థాయిలో ప్రాథమిక పాఠశాల నుండి వ్యాయామ ఉపాధ్యాయులను నియమిస్తే తెలంగాణ ముందు




స్థాయిలో ఉంటుందని. క్రీడా రిజర్వేషన్ అనేది 2 శాతం నుండి 5 శాతానికి పెంచాలని, 2025 డి ఎస్ సి తొందరగా నోటిఫికేషన్ వేసి, డి ఎస్ సి 2024 ఎస్ జి టి స్పోర్ట్స్ కోటా లిస్ట్ పంచాయతీ ఎలక్షన్ల కంటే ముందే విడుదల చేయాలని, కోరారు.ఈ కార్యక్రమం లో రాచకొండ రమేష్, నిఖిల్, సాయి, మహేష్, నర్మదా, స్వాతి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి

**- తెలంగాణ జన సమితి**

నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య): నల్లగొండ ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేకపోవడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులలో నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని, తెలంగాణ జన సమితి నల్గొండ జిల్లా శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని, జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశములో వారు మాట్లాడుతూ.. ఎగువన కురిసిన వర్షాలతో కృష్ణా నదికి భారీగా వరద నీరు వస్తుంది. రోజుకు రెండు అడుగుల పెరుగుతున్నప్పటికీ ఎడమ కాలుకు నీరును విడుదల చేయకపోవడం చాలా విచారకరం. గత ఏడాది సాగర్ జలాశయంలో 528 అడుగుల నీరు ఉన్నప్పుడే కాలువలకు నీటిని విడుదల చేశారు. 560 అడుగులకు పెరిగింది. ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే నీటిని



విడుదల చేయాలని, తెలంగాణ జన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వర్షపాతం తక్కువ ఉండడం వలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. వరి నారులు పోసుకుని ఎదురుచూస్తున్నారు సరియైన టైంలో నీటిని విడుదల చేస్తేనే రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఆయకట్టుకు నీటిని విడుదల విషయాన్ని ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వెళ్లబుచ్చారు. నీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనిచో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు ఎల్ క్రాంతి కుమార్, కార్యదర్శులు పులి పాపయ్య , వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం..

**కుటుంబాన్ని సక్రమంగా నిర్వహించేది మహిళలే.**
**మీ శక్తి చాలా గొప్పది.**
**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య): నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయ మందిరంలో నిర్వహిం చిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడుతూ..కొత్తగా ఎన్నికైన సంఘాల నాయకులని కలుసున్నందుకు సంతోషం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా ఆలోచించిదే మహిళల గురించని పేర్కొన్నారు. కుటుంబాన్ని సక్రమంగా నిర్వహించేది మహిళలే. మీ శక్తి చాలా గొప్పది. గడిచిన 10 సంవత్సరాల్లో వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు, స్కూల్ కమిటి చెర్మన్ గా చేయలేదని తెలిపారు. సంఘంలో సభ్యతం ఉన్నవారికి 10 లక్షల ప్రమాద భీమా ఇస్తున్నాం. ఇందిరా గాంధీ లాంటి శక్తి మీకు రావాలి. జిల్లాలో మొదటగా బస్సులు కోనే మహిళ సంఘాలు గా నకిరేకల్ ఉండాలి. స్థానిక ఎమ్మెల్యే గా నా సహాయ సహకారాలు ఉంటాయి. ప్రతి మహిళాల అభివృద్ధి బాటలో నడవాలనే మా ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఎ డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజూల – మాధవ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చ్కెర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, పి ఎ సి ఎస్ చ్కెర్మన్ లు బోళ్ల వెంకట్ రెడ్డి, నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, భువనగిరి ఎ పి డి జంగారెడ్డి, నల్గొండ ఎ పి డి శ్రావణ్ కుమార్, డి పి ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు






# కామ్రేడ్ గజ్జి వీరయ్య పోరాట స్ఫూర్తితో శ్రామికరాజ్యంకై ఉద్యమిద్దాం

**సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్**

నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య): సిపిఐ (ఎం-ఎల్) పందెనపల్లి గ్రామ సీనియర్ నాయకుడు కామ్రేడ్ గజ్జి వీరయ్య ప్రథమ వర్ధంతి సభను సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కట్టంగూరు మండల పరిధిలోని పందెనపల్లి గ్రామంలో గ్రామ సీనియర్ నాయకుడు కొండి యాదగిరి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్, తెలంగాణ రైతాంగ వేదిక కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో జరిగిన అనేక పోరాటాలలో కామ్రేడ్ గజ్జి వీరయ్య క్రియాశీలక పాత్ర పోషించాడని తెలిపారు. విప్లవోద్యమ నాయకులు సిపిఐ (ఎం-ఎల్) రాష్ట్ర కార్యదర్శి పొట్ల రామ నరసయ్య, యానాల మల్లారెడ్డి, బుడిగే ఐలయ్య, బూరుగు అంజయ్య, పలస బిక్షం, పబ్బరాజు కనకయ్య లాంటి నాయకులకు సన్నిహితంగా ఉంటూ వారి యోగక్షేమాలు చూడడంలో నిబద్ధతతో




పని చేశాడని కొనియాడారు. కామ్రేడ్ గజ్జి వీరన్న చిన్న వయసు నుండే నమ్మిన రాజకీయాల వైపు దృఢంగా నిలబడ్డాడని తెలిపారు. మార్క్సిజం - లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో దున్నే వానికి భూమి నినాదంతో జరిగిన అనేక పోరాటాలలో భాగస్వామ్యం అయ్యాడని గుర్తు చేశారు. సారా వ్యతిరేక పోరాటం, జీతగాండ్లల సమ్మె, రైతు- కూలీ పోరాటాలలో గ్రామ ప్రజలను ఐక్యంగా, భాగస్వామ్యం చేశాడని తెలిపారు. నేడు దేశంలో మోడీ ప్రభుత్వం నిరంకుశంగా నియంతృత్వంగా దేశాన్ని పాలిస్తున్నదని ప్రశ్నించే వ్యక్తులు లేకుండా ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను నక్సలైట్లను దారుణంగా హత్య చేస్తుందని దుయ్యబట్టారు. ఇంకా ఈ సభలో సి పి యు ఎస్ ఐ జిల్లా కార్యదర్శి గద్దపాటి సురేందర్, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, గజ్జి మల్లేష్, డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి, గజ్జి వీరయ్య కుమారుడు అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు గజ్జి రవి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పోలే పవన్, బూరుగు సత్తయ్య, బండారు వెంకన్న, సిలువేరు జానయ్య, బుల్లికొండ లింగయ్య, గజ్జి మల్లయ్య, అక్కినపల్లి యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రంలో ఘనంగా జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూలై 18(వార్త వేదిక సూర్య): డిండి మండల కేంద్రములో శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిలో బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య రమేష్ నాయక్ ఆధ్వర్యములో తెలంగాణా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనముగా నిర్వహించడము జరిగింది. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు మరియు పండ్ల పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమములో భారతరాష్ట్ర సమితి మండల నాయకులు పున్న లింగమయ్య పీర్ మహ్మద్, బల్మూల తిరుపతయ్య, తండు చంద్రయ్య, మహేశ్వరం గోపాల్, జైపాల్, మైనుద్దీన్, బి. ఆర్. యస్ పట్టణ యువజన అధ్యక్షులు మహమ్మద్ రషీద్, జయవర్ధన్ బాసిద్, ఖలీల్, రామస్వామి, నసీర్, గొడుగు శ్రీశైలం, రామచంద్రయ్య, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## బిసి రక్షణ చట్టం ఆవశ్యకతపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న గట్టు మొగలయ్య ముదిరాజ్

**చౌటుప్పల్, జూలై 18 (వార్త వేదిక సూర్య):** బిసి సమాజ్ ఆధ్వర్యంలో ఇటీవల బీసీలపై దాడుల నేపథ్యంలో బిసి రక్షణ చట్టం ఆవశ్యకత రౌండ్ టేబుల్ సమావేశం ను సోమాజి గూడ ప్రెస్ క్లబ్ హైదరాబాదులో శుక్రవారం రోజున నిర్వహించగా బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ & మండల కన్వీనర్ గట్టు మొగలయ్య ముదిరాజ్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో బీసీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ



బీసీల రక్షణ చట్టం కొరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిస్తూ, వెనుకబడిన తరగతులపై వివక్ష మరియు అణిచివేత నిరోధక చట్టం అమలకు ప్రతి ఒక్క బీసీ కులాలు సమైక్యంగా పోరాడి పునరావాసం, న్యాయం, గౌరవం కల్పించేందుకు చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నాయకులు సంగెం సూర్యారావు, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మోడల శ్రీనివాస్ సాగర్, వట్టి జానయ్య యాదవ్, మేకపోతుల నరేందర్ గౌడ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు .

## తుర్కపల్లి ఎంపీడీవోగా లెంకల గీతారెడ్డి బాధ్యతల స్వీకరణ


**తుర్కపల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండల ఎంపీడీవోగా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం నుండి తుర్కపల్లి



మండలంకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## సిసి రోడ్డును మరమ్మతు చేయాలని కమిషనర్‌కు వినతి

**చౌటుప్పల్, జూలై 18 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ మద్దెలమ్మ దేవాలయం ముందు కృష్ణ వాటర్ పైప్ లైన్ కోసం తొవ్విన సిసి రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని కోరుతూ దేవాలయం కమిటీ ప్రతినిధులు శుక్రవారం మున్సిపల్



కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, సలహాదారులు గోశిక రవి, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాస్, రుద్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ -161ఏ వాసాలమర్రి గ్రామ శివారులో భువనగిరి డిసిపి ఆక్షాంష్ యాదవ్ ఆధ్వర్యంలో నాకాబంది

**తుర్కపల్లి, జూలై 18 (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులోని జగదేవ్పూర్ ప్రధాన రహదారి ఎన్‌హెచ్ -161ఏ వద్ద భువనగిరి డిసిపి ఆక్షాంష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాకాబండి నీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులను, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకొండ సి పి సుధీర్ బాబు ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించినట్లు తెలిపారు. పాపిలాన్ డివైస్, బ్రీత్ అనలైజర్‌తో అనుమానితులను తనిఖీ చేసినట్లు తెలిపారు. 71 వాహనాలను చెక్ చేయడం జరిగిందని అందులో ద్విచక్ర వాహనాలు 32,ఆటోలు 12,ఫోర్ వీలర్స్ 21, ఇతర వాహనాలు 13 అందులో సరియైన పత్రాలు లేని ఏడు వాహనాలకు చలాన్ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు, ఎస్సై తగ్గియోద్దీన్, ఏఎస్ఐ బాల నరసింహ, పోలీసులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం

### మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డిలు

**చౌటుప్పల్, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని చౌటుప్పల్ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలలో చికిత్స పొందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను శుక్రవారం లక్కారం లోని ఎమ్మెల్యే వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు అందజేశారు.

ఈ సందర్భంగా వెంకటయ్య, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఏకకాలంలో



రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, హాస్టల్లో విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీల పెంపు, తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హులందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ తీర్మానం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఆర్డినెన్స్ తదితర అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వందేనన్నారు, రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కుల మంజూరు కి సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు, బోయినపల్లి అరుణ్ కుమార్, నాయకులు మాధగొని శేఖర్, బోయ అంబేద్కర్, వీరమల్ల సత్తయ్య, ఊదరీ శ్రీనివాస్, కడగంచి జనార్ధన్, పల్లె వెంకటేష్, నందగిరి పరమేష్, బోయ యాదయ్య, గూడూరు బాలవర్ధన్ రెడ్డి తదితర నాయకులతో పాటు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ

### వాహదారులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి : చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
అన్ని రకాల వాహనదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్ద శుక్రవారం సాయంత్రం వర్షం కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తదితర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ (నాకబందీ) చేశారు. వాహనాలలో ఏమైనా నిషేధిత వస్తువులను, మత్తు పదార్థాలను తరలిస్తున్నారేమోననే అనుమానంతో అన్ని రకాల వాహనాలను ఆపి తనిఖీ చేశారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్‌లను కట్టించుకున్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, లైసెన్సులు లేకుండా, మైనర్లు వాహనాలను నడపవద్దని, తమ వాహనాలలో మత్తు పదార్థాలను, నిషేధిత వస్తువులను తరలించవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలను



పాటించకపోయిన, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన, నిషేధిత వస్తువులను, మత్తు పదార్థాలను తమ వాహనాలలో తీసుకువెళ్లిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసిపి మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఏసీపీ, ఇన్స్పెక్టర్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్లు, ఏసైలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, జూలై 18 (వార్త వేదిక సూర్య):**
ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, తెలంగాణ ఉద్యమ నేత, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చౌటుప్పల్ పట్టణంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ శ్రేణులు కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాక్షించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దటి బుచ్చిరెడ్డి, రైతుబంధు మాజీ మండల అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, మాజీ జిల్లా కమిటీ సభ్యుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, నాయకులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, కానుగు బాలరాజు, ఎమ్మెస్ గౌడ్, మెట్టు మహేశ్వర్ రెడ్డి, కొయ్యడ శేఖర్ గౌడ్, అతార్ పాష, ముషీర్, ఆరుట్ల లింగస్వామి, బొంగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ మైనారిటి సమావేశంలో పాల్గొన్న మైనారిటి చైర్మన్ జాకబ్ జాన్

**నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య):** నల్గొండ సెంటినరి సెల్ఫ్ సపోర్టింగ్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్టియన్ మైనారిటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మైనారిటి చైర్మన్ జాకబ్ జాన్ హాజరై, ప్రస్తుత ప్రభుత్వం ద్వారా కల్పించబడుచున్న రాయితీల గూర్చి సవివరముగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు క్రీస్టాఫర్ , సంఘ కాపరి ప్రవీణ్ కుమార్, పశుల శౌరయ్య, గ్రేస్ ఎవ్వాంజికల్ బాప్టిస్ట్ చర్చి రెవ. మోజెస్, పాస్టర్ సమర్పణకుమార్, బ్రదర్ జాకబ్ గెర్జిమ్ కొండ సంఘ కాపరి,ప్రదీప్ కుమార్ సంఘ కాపరి సెంటినరి బాప్టిస్ట్ చర్చి, మరియు సంఘ పెద్దలు ఆనంద్ ప్రసాద్, ఎలీషా, శాంసన్, నతానియల్, పౌల్, ప్రభుచరణ్, ఇమ్మానుయేల్. అబ్రహం, ఏబీనేజర్, విజయకుమార్, లక్సయ్య, సంజీవ మరియు నల్గొండలోని స్థానిక సంఘ కాపరులు పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

### - 2025 జూలై 23న విద్య సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలనీ, వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్

**చెన్నూర్, జూలై 18. (వార్త వేదిక సూర్య) :**
మంచిర్యాల జిల్లా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, 2025 జూలై 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయాలనీ, పిడి ఎస్ యు జిల్లా కార్యాలయం మార్క్స్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ధాగం శ్రీకాంత్, ఏఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్, ఏఐఎస్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని, అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న, కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ, కనీసం విద్య రంగం ఎదురకొంటున్న, సమస్యలపై ఒక సమీక్షా నిర్వహించకుండా, ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా, ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రవేట్, కార్పొరేట్ సంస్థలకు




కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రవేట్ యూనివర్సిటీలకు, అనుమతులుస్తూ, పేద, మధ్య తరగతి విద్యార్థులను, విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపిందాన్నారు. ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ. ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు. ఇప్పటికైె ప్రభుత్వం స్పందించి. పెండింగ్ బకాయిలు పెట్టకుండా, విద్య రంగంలో ఉన్న అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రన చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి, ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, అలాగే జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ, డిమాండ్ చేస్తూ, తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 2025 జూలై 23న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిఖిల్, ఏఐఎఫ్డిఎస్ పి.వెంకటేష్, ఏఐఎస్బి జిల్లా నాయకులు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫస్ట్ సింగిల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్టైనర్ ఆంధ్రా కింగ్. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి వివేక్ & మెర్విన్ సంగీతం అందించారు. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ప్రేమకు హార్ట్ బీట్ ఉంటే అది 'నువ్వుంటే చాలే' లాగానే వుంటుంది. ఈ మెస్మరైజ్ సాంగ్ ఫస్ట్ నోట్ నుంచే మనల్ని అలరిస్తోంది. మ్యూజికల్ మ్యాజిక్, ఆర్కెస్ట్రేషన్, అకౌస్టిక్స్ అద్భుతంగా వున్నాయి. ఇది వెంటనే ఆల్-టైమ్ ఫేవరెట్ లవ్ సాంగ్స్ ప్లేలిస్టు లో చేరుతుంది. రామ్ పోతినేని తొలిసారిగా లిరిక్ రైటర్ గా మారారు. నువ్వుంటే చాలే పాటలోని సాహిత్యం పోయెటిక్ గా వుంది. ప్రతి లైన్ మనసుని తాకుతుంది. ప్రేమ నిజమైన నిర్వచనాన్ని కనుగొనడానికి హీరో చేసే ప్రయాణంలా అనిపిస్తుంది. ప్రేమని నిర్వచించలేమని, కేవలం అనుభవించగలమని తెలియజేస్తోంది.

ఈ పాట ఒక చిన్న కథలా అనిపిస్తుంది. ఇది భావోద్వేగాలతో ప్రయాణించే అనుభూతిని ఇస్తుంది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ వోకల్స్ కట్టిపడేశాయి. కోరస్‌లోని వోకల్ లేయర్స్ అద్భుతంగా వున్నాయి. హుక్ ఫ్రేజ్ మెమరబుల్ గా వుంది. అద్భుతమైన రియల్ లోకేషన్స్ షూట్ చేసిన ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లాగా కనిపిస్తుంది. రామ్ చర్మిషా, భాగ్యశ్రీ ఎలిగెన్స్ కలిసి, వారి కెమిస్ట్రీ ప్రేమని అనుభూతి చెందేలా చేసింది.



# 'సుమతీ శతకం' ఫస్ట్ లుక్ పోస్టర్

బిగ్ బాస్ అమర్ దీప్ హీరోగా 'సుమతీ శతకం' అనే చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధం అవుతోంది. ఈ మేరకు'సుమతీ శతకం' ఫస్ట్ లుక్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. వింటేజ్ విలేజ్ డ్రామా, లవ్ స్టోరీలా ఈ చిత్రాన్ని కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ఎం.ఎం. నాయుడు దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమా నుంచి హీరోయిన్ సయాలీ పాత్రకు సంబంధించిన లుక్ రివీల్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ను చూస్తుంటే ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఇక త్వరలో టీజర్‌ను విడుదల చేసి సినిమాపై మరింత అంచనాల్ని పెంచాలని మేకర్లు భావిస్తున్నారు. అభిమానుల అంచనాలకు తగ్గట్టే ఉంటాయని నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ తెలిపారు. దసరాకి విడుదల చేయాలనే లక్ష్యంతో సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోందని అన్నారు. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి హీరోగా నటిస్తుండగా, టేస్టీ తేజ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా సుభాష్ ఆనంద్ , డైలాగ్ రైటర్‌గా బండారు నాయుడు, ఎడిటర్‌గా నాహిద్ మొహమ్మద్ , డీఓపీగా హాలేష్ పని చేస్తున్నారు.

# 'సార్ మేడమ్' హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్

వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, వెరీ ట్యాలెంటెడ్ నిత్యా మేనన్ జంటగా నటిస్తున్న రోమ్ కామ్ ఫ్యామిలీ డ్రామా 'సార్ మేడమ్'. A Rugged Love Story అనేది ట్యాగ్ లైన్. పాండిరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్ పై సెందిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విదిదలైన 'సార్ మేడమ్' టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ 'సార్ మేడమ్' ట్రైలర్ రిలీజ్ చేశారు. "నాతో వస్తే లైఫ్ ఎలా ఉంటుందో ఆలోచించకుండా నేనే కావాలని వచ్చేశావు. మా అమ్మానాన్నే నన్ను ఇలా చూసుకోలేదని వాళ్ళే తిట్టుకునే విధంగా నిన్ను చూసుకుంటా' అని విజయ్ సేతుపతి డైలాగ్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ మధ్య వచ్చే గొడవలు చాలా ఎంటర్టైనింగ్ గా ఉన్నాయి. పెళ్లి చూపులు, పెళ్లి లాంటి బ్యూటిఫుల్ ఎమోషన్స్ తో మొదలైన ట్రైలర్ 'మమ్మల్నిద్దర్నీ విడదీసేయండి' అని నిత్యామీనన్ చెప్పిన డైలాగ్ తో ఊహించని మలుపు తీసుకోవడం ఇంట్రెస్టింగ్గా ఉంది. పరోటా మాస్టర్ గా విజయ్ సేతుపతి కనిపించిన సీన్స్ నవ్వులు పూయించాయి. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో మాస్ యాక్షన్ కూడా ఉండడం మరింత క్యూరియాసిటీ పెంచింది. విజయ్ సేతుపతి మరోసారి తన సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. విజయ్ సేతుపతి, నిత్యామీనన్ కెమిస్ట్రీ స్పెషల్ హైలట్ గా నిలిచింది. డైరెక్టర్ పాండిరాజ్



హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అందించారని ట్రైలర్ చూస్తే అర్థమౌతోంది. సంతోష్ నారాయణన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ ఫన్, ఎమోషన్ ని మరింతగా ఎలివేట్ చేసింది. డిఓపి ఎం సుకుమార్ అందించిన విజువల్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఫ్యామిలీ ఎమోషన్, ఫన్, రగ్గడ్ లవ్ స్టోరీ, మాస్ యాక్షన్ తో 'సార్ మేడమ్' ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది.

## 'గరివిడి లక్ష్మి'గా ఆనంది ఫస్ట్ లుక్

ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకునే ఆనంది తన అప్ కమింగ్ మూవీ 'గరివిడి లక్ష్మి'లో అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఒక డీప్ కల్చర్ ని ప్రజెంట్ చేయబోతోంది. అర్థవంతమైన సినిమాలని రూపొందించడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ ఇటీవలే ఉత్తరాంధ్ర సంప్రదాయాలను అందంగా చూపిస్తూ జానపదం 'నల జిలకర మొగ్గ'తో అందరి మనసులు గెలుచుకుంది. ఇప్పుడు మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆనందిని లెజెండరీ 'గరివిడి లక్ష్మి' పాత్రలో పరిచయం చేశారు. హాఫ్ శారీ ధరించి, రిక్షాలో కూర్చున్న ఆనంది, ఒడిలో సంగీత వాయిద్యం హార్మోనియంతో చిరునవ్వుతో కనిపించడం ఆకట్టుకుంది. గరివిడి లక్ష్మి ఒక గొప్ప బుర్రకథ కళాకారిణి. 1990లలో ఉత్తరాంధ్ర ఫోక్ సాంప్రదాయాల్ని బతికించి, ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ఆమెకి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. ఆమె పేరే ఇప్పుడు ఆ ప్రాంత చరిత్రలో నిలిచిపోయింది.







# 150వ నేత్రదానం

**నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణం శివరాం నగర్ ప్రాంతానికి చెందిన రావిరాల లక్ష్మమ్మ మృతి చెందగా ఈ సమాచారం అందిన వెంటనే, లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఎలైట్ సభ్యులు ఇంద్రారెడ్డి, బి. సురేందర్, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, హరిప్రసాద్, జెల్లా శంకర్ వీరి కుటుంబ సభ్యులను కలిసి, మరణానంతర నేత్రదానంపై అవగాహన కలిగించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు, టెక్నీషియన్ బచ్చలకూర జాని, కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల నేతృత్వంలో కార్నియాను సేకరించారు. ఈ సందర్భంగా డా. పుల్లారావు మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఈ కేంద్రం ద్వారా నిర్వహించబడిన 150వ నేత్రదానం ఇది అన్నది గర్వకారణం అని, మరణానంతరం 6 నుండి 8 గంటల లోగా లేదా పార్థీవదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవచ్చు అని తెలిపారు. ట్రస్ట్ ఛైర్మన్ కె.వి. ప్రసాద్ మాట్లాడుతూ, "అందరికీ నేత్రదానం చేసే అవకాశాన్ని కల్పించాలన్న సంకల్పంతో" మా ట్రస్ట్ ఎంతో ఖర్చుతో ఐ డొనేషన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నల్గొండ శాఖ సహకారంతో ఇది విజయవంతంగా కొనసాగుతోంది అని తెలిపారు. నేత్రదానం చేయించాలనుకునే వారు తమ కోఆర్డినేటర్లు అయిన చంద్రశేఖర్ చిరునోముల 9948143299 లేదా కోటా సరిత 9640807775 నెంబర్లలో సంప్రదించవచ్చు అని డా. హరనాథ్, మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.

ఈ మహత్తర కార్యక్రమానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు, డా. దామర యాదయ్య, డా. ప్రవీణ్, డా. కొనకంచి విజయకుమార్, పట్టణ ప్రముఖులు ఎల్ వి కుమార్, గట్టు నరహరి, తదితరులు తమ సంతాపం మరియు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మల్లేష్ కులదురహంకార హత్య - హంతకులను కఠినంగా శిక్షించాలి

**కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్.**

**పాలడుగు నాగార్జున కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి.**

**నల్లగొండ,జూలై 18(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు పెరిగిపోతున్నాయని, గత ఒక ఏడాది కాలంలోనే 10 కులదురహంకార హత్యలు జరిగాయని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ (వయసు 26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కాపురానికి తీసుకెళ్లేందుకు వచ్చిన సందర్భంలో, ఆ యువతికి చెందిన తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేష్‌ను హత్య చేసినట్టు తెలిపారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని ఖరారు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన "కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

1. నలుగురి మల్లేష్ హత్యలో పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలి.
2. హంతకులకు కఠిన శిక్షలు విధించాలి.
3. కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టం వెంటనే తీసుకురావాలి.
4. మేజర్లు అయిన జంటల రక్షణ పోలీస్ శాఖ ఖచ్చితంగా కల్పించాలి.
5. ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**